




అమరనాథరెడ్డిని ఆలింగనం చేసుకున్న నారా లోకేష్

దళితులే లక్ష్యంగా దాడులు

మతం ముసుగులో రాజకీయం చేస్తున్నారు
ఐక్య ఉద్యమాలతో ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం
'రాజ్యాంగ విధ్వంసం.. దళితుల రక్షణ'పై రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'దేశంలో దళితులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి.. మతం ముసుగులో రాజకీయం చేస్తూ మనవాదాన్ని బలవంతంగా సమాజంపై రుద్దుతున్నారు... ఆఖరికి మనిషిని మనిషిగా గుర్తించడం లేదు... దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాలు చేపడదాం' అని వక్తలు ఉద్ఘాటించారు. దళితుల రక్షణకై నిర్వహించిన రాష్ట్ర సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఎన్.బాలాజీ అధ్యక్షతన మోడీ పాలనలో 'రాజ్యాంగ విధ్వంసం– దళితుల రక్షణ' అంశంపై రాష్ట్ర సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దళిత శోచన ముక్తిమంచ్ జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరుగుతుపోతున్నాయని తెలిపారు. దళితులకు అండగా ఉండే రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసి కేంద్రంలోని మోడి ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. మోడి 8 సంవత్సరాల పాలనలో దళితులకు చేసిందేమీ లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని, దేవుడి పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పడు బిజెపి కొత్త విధానాన్ని ఎత్తుకుందని, ఎస్సీలందరూ క్రిస్టియన్లుగా మతమార్పిడి చేసుకుంటున్నారని, వారిని పవిత్రులను చేసి తిరిగి హిందు మతంలోకి తీసుకొచ్చేందుకు పాకులాడుతోందన్నారు. అసలు హిందువులను హిందు మతం ప్రకారం నడుచుకోనీయడం లేదని, తాము చెప్పిన దేవున్నే పూజించాలని, తాము చెప్పిన పద్ధతిలోనే పూజలు చేయాలని హుకుం జారీ చేస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వారు చెప్పిన రామాయణం ప్రకారమే సీతారాములు అంటారని, అయితే అక్కడ మహిళ అయిన సీతను ముందు పెట్టేందుకూ మనువాదం అంగీకరించడం లేదన్నారు. దేవుళ్లలోనూ వివక్షతను అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. మతం ముసుగులు రాజకీయాలు సరైనవి కావని సూచించారు. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ వివక్షత అనేది అనేక రూపాల్లో, కోణాల్లో ఉంటుందన్నారు. మోడి పాలనలో ఇంకా బలపడిందన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

అంబేద్కర్ రాజ్యాంగం అందరూ సమానమే అని చెప్పిందని, మోడి రాజకీయాల్లోకి రాకముందు చాయివాలా అని, పేదవాడైన తనను అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి ప్రధానిని చేసిందని చెప్పకునే నరేంద్రమోడి, ఆయన రాసీన రాజ్యాంగాన్ని విస్మరించి, మనువాద సిద్ధాంతాన్ని నెత్తికెత్తుకోవడం బాధాకరమన్నారు. దేవుడు ముందు అందరూ సమానమే అంటారని, కానీ 70 ఏళ్ల చరిత్ర ఉన్న టిటిడికి ఒక్క దళితున్నీ ఇప్పటి వరకు ఈవోగా నియమించలేదని గుర్తు చేశారు. ఆఖరికి తిరుపతి పేరూరు బండను నమ్ముకుని వేలాది కుటుంబాలు రాయికొట్టుకుంటూ జీవనం సాగిస్తుంటే వకులామాత వెంకటేశ్వరస్వామిని ఈ బండపైనే కనిందని చెప్తూ, బిజెపి నాయకులు కోట్లాది రూపాయలతో ఆలయాన్ని నిర్మించి, 2500 వడ్డెర కుటుంబాలను అక్కడ నుంచి తరిమేశారన్నారు. ఇలాంటి వారికి ప్రజలందరూ చైతన్యులై తగిన బుద్ధి చెప్పాలన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ మోడి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు రాజ్యాంగంపై ఆయన చెప్పిన మాటలు ఇప్పడు గుర్తులేకుండా పోయాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో దళిత, గిరిజనలకు గతం కంటే చాలా తక్కువ కేటాయించడం శోచనీయమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని తప్ప రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు కేంద్ర మంత్రే తాము ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకపోగా బిఎస్ఎన్ఎల్, రైల్వే వంటి ప్రధాన ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేసి ఆదాని, అంబానీలకు అప్పగిస్తున్నారని తెలిపారు. వివక్షతకు వ్యతిరేకంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి పని చేస్తోందన్నారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగానే ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు రాజశేఖర్‌రెడ్డి పాలనలో చట్టబద్ధత వచ్చిందన్నారు. ఆ సబ్‌ప్లాన్ చట్ట కాలపరిమితి పూర్తవుతోందని కెవిపిఎస్ చెప్పేంత వరకు రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు లేకపోవడం విడ్డూరమన్నారు. ఆ చట్టం పునరుద్దరణకు కెవిపిఎస్ కృషి కీలకమన్నారు. జిల్లాల్లోని ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ సెల్ పని చేయడం లేదని ధ్వజమెత్తారు. ఆఖరికి దళితులకు స్మశానవాటికను కేటాయించడంలోనూ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వివక్షతకు వ్యతిరేకంగా, దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం, సమసమాజ నిర్మాణానికి ఐక్య ఉద్యమాలను చేపడదామని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోవు ఎంఎల్‌సి ఎన్నికల్లో దళితుల గురించి పోరాడే వారిని గెలిపిద్దామన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి.మునిరామయ్య మాట్లాడుతూ నరేంద్రమోడి గుజరాత్ సిఎంగా నరమేధానికి పాల్పడి మారణహోమం సృష్టించిన ఘనుడని విమర్శించారు. అప్పటి ఊచకోతతో దేశం ఉలిక్కిపడిందని, గొంతులు కోయించే గుణం ఉన్న మోడి పాలనలో దేశం ఎలా ఉంటుందో చెప్పనక్కరలేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే పదానికే అర్థం లేకుండా పోయిందని, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మనువాదుల రాజ్యాంగంగా మార్చడానికి మూర్ఖులు మొండి వైఖరితో ముందుకెళ్తున్నారన్నారు. దళిత, గిరిజన బడుగు, బలహీనవర్గాలకు రక్షణ కవచంగా ఉన్న రాజ్యాంగాన్ని విధ్వంసం కానివ్వకుండ కాపాడుకుందామన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా గౌరవధ్యక్షులు అంగేరి పుల్లయ్య, అరుణాచలం, చిన్నం కాళయ్య, విశ్వనాథ్, గోవిందయ్య, అన్నపూర్ణమ్మ, ఎన్‌డి శీను, సురేష్, వెంకటేష్, ఈశ్వరి, కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని దళిత, గిరిజనులు పాల్గొన్నారు.

పలమనేరు 'పులి' అమరనాథరెడ్డి

'యువగళం' యాత్రలో నారా లోకేష్
టిడిపిలోకి పెద్దసంఖ్యలో వలసలు
పట్టుపరిశ్రమను ఆదుకుంటాం

ప్రజాశక్తి - పలమనేరు (చిత్తూరు జిల్లా)

'నెల్లూరు నుంచే జగన్ పతనం ప్రారంభం' పలమనేరు పులి అమరనాథరెడ్డిని గెలిపించుకోవాలని యువనేత నారా లోకేష్ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఏడో రోజు పలమనేరు రూరల్ రామాపురం ఎంఎస్ ఆస్పత్రి నుంచి గురువారం ఉదయం ఏడు గంటలకు సాగింది. మధ్యాహ్నం 1.30 నుంచి 2.15 వరకూ పలమనేరు బస్టాండ్ సమీపంలోని టవర్‌క్లాక్ ముందు జాతీయ రహదారిపై బహిరంగసభను నిర్వహించారు.

నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో యుద్ధం మొదలయ్యిందని, జగన్ పతనం నెల్లూరు నుంచి ప్రారంభమయ్యిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో అందరినీ ఉద్ధరిస్తానని నమ్మించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్లు అంటే మురిసిపోయారన్నారు. మూడున్నరేళ్లలో ఒక్క కంపెనీ కూడా జగన్మోహన్‌రెడ్డి తేలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి బినామీ పలమనేరుఎంఎల్ఎ వెంకటేగౌడ అన్నారు. పెద్దిరెడ్డికి మరోపేరు వీరప్పన్ అన్నారు. పలమనేరు పులి ఎన్.అమరనాథ్‌రెడ్డి అన్నారు. పలమనేరు అభివృద్ధికి అమరనాథరెడ్డి 650 కోట్లతో పనులు ప్రారంభిస్తే వైసిపి వచ్చాక నిలుపుదల చేసిందన్నారు. జీవో నంబర్ 1 తెచ్చి నన్ను ఆపాలని చూశాడని, ఆ జీవోను ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకోండని చెప్పానని, యువగళం ఆగదు, వారాహి ఆగదని అన్నారు. బైరెడ్డిపల్లిలో వైసీపీ గూండాలు ఫ్లెక్సీలు చింపారని, అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తానన్నారు.

వేలాదిగా తరలొచ్చిన జనం

పలమనేరు పట్టణంలో లోకేష్ పాదయాత్రకు వేలాదిగా జనం తరలివచ్చారు. ప్రధాన రహదారి పసుపుమయమయ్యింది. అభిమానులు పూలవర్షం కురిపించారు. సీనియర్ నాయకుల దగ్గర నారా లోకేష్ ఆశీర్వాదం తీసుకున్నారు. చరణ్ డాబా ప్రాంతంలో ఎంఎస్ఎంఇ యూనియన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసారు. గత ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు స్క్వేర్ మీటర్ రూ.939 కు ఇస్తే ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ల్యాండ్ రివైజ్డ్ కాస్ట్ పేరుతో అదనంగా రూ.383 వసూలు చేస్తోందన్నారు. కొత్త విధానం వల్ల 33 ఏళ్లకే లీజు ఇవ్వడం వల్ల బ్యాంకు లోన్లు ఇవ్వడం లేదన్నారు. పాత ఒఆర్ఎస్ స్కీంను పునరుద్ధరించాలని కోరారు. దాదాపు 30వేల కుటుంబాలకు పట్టు పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తోందని, పట్టు రైతులకు ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలిపేసిందన్నారు. రాయితీలు, సబ్సిడీలు ఇవ్వడం లేదన్నారు.

ఆర్యవైశ్య సామాజికవర్గం ప్రతినిధులతో సమావేశమైన నారా లోకేష్ వైసిపి నాయకుల వేధింపులతో ఆర్యవైశ్యులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకోలేని స్థితి ఉందని, 'జె' ట్యాక్స్ కట్టలేక వ్యాపారాలు వదులుకుంటున్నారన్నారు. టిడిపి హయాంలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 30 కోట్ల నిధులను ఇచ్చామన్నారు.

న్యాయవాదులకు ఇళ్లపట్టాలిస్తాం

పాదయాత్రలో లోకేష్‌ను న్యాయవాదులు కలిసారు. సొంతస్థలం కేటాయించానని చెప్పారని, అయితే ఎవరికీ తెలియకుండా స్థానిక ఎంఎల్ఎ అమ్ముకున్నాడని న్యాయవాదులు వాపోయారు. అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లపట్టాలు అంశాన్ని మ్యానిఫెస్టోలో పెడతామన్నారు. పలమనేరులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తామన్నారు.

సురుటుపల్లి ఆలయ ఛైర్మన్‌గా...

మునిచంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి - నాగలాపురం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లిలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా ఏవీఎం ముని చంద్రశేఖర్ రెడ్డి(బాలాజీ రెడ్డి) నియమితులయ్యారు. ట్రస్ట్ బోర్డు నియామకంపై రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామానికి చెందిన ఏవీఎం బాలాజీ రెడ్డి నియమితులు అయ్యారు. సభ్యులుగా మునివేలు(సత్యవేడు), మంజుల(మదనపాల్యం), అజయ్ కుమార్(బుచ్చినాయుడు కండ్రిక మండలం కణవలంబేడు), కవిత (వరదయ్యపాలెం మండలం కడూరు), సురేష్(నాగలాపురం), చిత్ర(నాగలాపురం మండలం సురుటుపల్లి), సత్య(సురుటుపల్లి) ఆనందుడు(నాగలాపురం మండలం యస్ యస్ పురం) నియమితులయ్యారు. దీనితోపాటు ఎక్స్అఫిషియో సభ్యులుగా ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ నియమతులయ్యారు. సురుటుపల్లి ఆలయ చైర్మన్ పదవిపై కొందరు ఆశావహులు ప్రయత్నాలు చేసినప్పటికీ అవి ఫలించలేదు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి జిల్లా రాజకీయాలను శాసిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఫార్సు నేపథ్యంలో సత్యవేడు మండలం దాసు కుప్పం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రటరీ ఏవీఎం బాలాజీ రెడ్డిని ఆలయ చైర్మన్ పదవి వరించింది. పార్టీకి చేసిన సేవలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పదవికి ఏవీఎం బాలాజీ రెడ్డి పేరును సిఫార్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు నియామకం ప్రక్రియ పూర్తి కావడంతో గురువారం ఉదయం హుటాహుటిన చైర్మన్, సభ్యులు చే ప్రమాణ స్వీకారాన్ని గ్రూప్ టెంపుల్ ఇన్స్పెక్టర్ పని రాజసైనా , ఆలయ ఈవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలక మండలి వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది . ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఇక మహాశివరాత్రి ఉత్సవాలు ధర్మకర్తల మండల ఆధ్వర్యంలో జరగనుంది.



అలిపిరి చిరువ్యాపారుల పొట్టకొట్టొద్దు

సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అలిపిరి పాదాల వద్ద చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నటువంటి వారికి న్యాయం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, హాకర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు పి బుజ్జి మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు 75 కుటుంబాలకు పైగా 200 మంది కార్మికులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు వెంకటేశ్వర స్వామికి అవసరమయ్యే పూజ సామాగ్రిలు అమ్ముకుంటూ వారి జీవనాన్ని సాగించుకుంటున్నారన్నారు. అటువంటి వారిపై కొంతమంది దౌర్జన్యంగా వచ్చి అలిపిరి లగేజీ కౌంటర్ వద్ద తమకు గిరిజన సంఘం కోటాలో స్థలం కేటాయించారని, ఇటుక సిమెంటు కంకర తోలే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి శ్రీవారినేనమ్ముకుని జీవిస్తున్నారని, కార్పొరేట్ షాపింగ్ మాల్ తరహాలో కడితే వారి బతుకులు వీధిన పడతాయని అన్నారు. చిరువ్యాపారుల పొట్టకొట్టొద్దని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు పి మునిరాజా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు, నాయకులు జయంతి, అములమ్మ, వాణి, కల్పన, రుక్కమ్మ, నాగమణి, రాములమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కియాకు కార్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రముఖ కార్ల సంస్థ కియాకు ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో పాటు, గ్రీన్ కార్ 2023 అవార్డు లభించినట్లు ఆ సంస్థ సిఈవో కియా ఇండియా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అతివేగంగా పెరుగుతున్న కారు తయారీదారులలో కియా ఇండియా ఒకటన్నారు. 2023లో ఒకేసారి రెండుఅవార్డులు కైవసం చేసుకోవడం సంతోకరమన్నారు. ఏజెఏఐ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లగా ఐకోటీ అవార్డులు అందిస్తున్నాయని, ఇది దేశంలో అత్యంత గొప్ప అవార్డుగా పేరు గడించిందన్నారు. దేశంలో ఆటోమెటివ్ పరిశ్రమలకు ఆస్కార్స్‌గా సూచింపబడతాయన్నారు. అత్యంత అనుభవం గల జ్యూరీ సభ్యులు ఏక నిర్ణయంతో విజేతను ఎన్నుకుంటారని, ధర, ఇందన సామర్థ్యం, స్టైలింగ్, సౌకర్య భద్రత, పనితీరు, ఆచరణీయత, సాంకేతిక నవ్యత, డబ్బుకు తగిన విలువ, దేశ డ్రైవింగ్ పరిస్థితుల అనుకూలత వంటి ప్రమాణాలను పరిగణించి ఈ అవార్డు ఇస్తారన్నారు. అలాంటి అవార్డును కియో సంస్థ అందుకోవడం ఆనందకరమన్నారు.

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి టౌన్ : విద్యార్థులతో పనులు చేయించిన బైరాగిపట్టెడలోని భూపాల్‌కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన ప్రజాసంఘాల నాయకులు ఎన్.రాజారెడ్డి, షేక్‌మహ్మద్‌రఫీ, పెదరాయుడు, కిరణ్‌కుమార్ డిమాండ్‌చేశారు. కాలేజీ గోడపై విద్యార్థిసంఘం తమ ప్రచారం కోసం రాసిన దానిని తుడిపేందుకు విద్యార్థులనే యాజమాన్యం పురమాయించడాన్ని తప్పుబట్టారు.

5న తిరుమలలో పౌర్ణమి గరుడసేవ

తిరుమల : ఫిబ్రవరి 5వ తేదీ పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరగనుంది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శ్రీమలయప్ప స్వామివారు గరుడ వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.



శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఆరోగ్యం : ఈవో

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్

ఉద్యోగులు ఆటలపోటీలు జరిగే సమయంలోనే కాకుండా ప్రతిరోజూ యోగా, ధ్యానం, ఆటలు, వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యవంతులుగా ఉంటారని, తద్వారా మానసిక ఆరోగ్యం లభిస్తుందని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి చెప్పారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో గురువారం ఆయన ఉద్యోగుల ఆటలపోటీలను ప్రారంభించారు. ఈవో మాట్లాడుతూ ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా ఉన్నపుడే మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించవచ్చని చెప్పారు. తద్వారా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించి సంస్థ ప్రతిష్టను ఇనుమడింప చేయవచ్చునన్నారు. ముందుగా ఈవో ఉద్యోగుల గౌరవ వందనం స్వీకరించి పావురాలు, బెలూన్లు ఎగురవేసి ఆటలపోటీలు ప్రారంభమైనట్టు ప్రకటించారు. తరువాత వాలీబాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలు ఫిబ్రవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు. జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, విజివో మనోహర్, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత పాల్గొన్నారు.

'సాయిసుధా'లో ఉచిత రెటీనా వైద్యశిబిరం



తిరుపతి టౌన్ : తిలక్ రోడ్ లోని శ్రీ సాయి సుధా కంటి ఆసుపత్రిలో గురువారం ఉదయం ఉచిత రెటీనా వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మధుమేహం ఉన్న వారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటి వ్యాధి వస్తుందని, ఇలాంటప్పుడు రక్తంలో చెక్కర స్థాయిలు రెటీనాలోని రక్తనాళాలను దెబ్బతీస్తాయన్నారు. పరిస్థితిని చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేస్తే పూర్తిగా దష్టిని కోల్పోయే ప్రమాదం ఉంది. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నట్లయితే కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాస్పటల్ సిబ్బంది హిమ బిందు, పురుషోత్తం, ధరణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా చైతన్య పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

మహతి ఆడిటోరియంలో బుధవారం శ్రీ చైతన్య పాఠశాల ఏడో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెస్ట్ డి ఎస్ పి నరసప్ప, శ్రీ చైతన్య పాఠశాలల ఏ జి ఎమ్ లు అల్లం శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు విద్య జీవన ప్రయాణానికి చాలా ముఖ్యమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా నిరంతర అధ్యయనంతోనే విజయం సాధించగలరన్నారు. సాంకేతక పరిజ్ఞానం అవసరమేకానీ మితిమీరి ఉపయోగిస్తే అనర్థం కూడా పొంచి ఉందని గుర్తుపెట్టుకోవాలన్నారు. పిల్లలకి సెల్‌ఫోన్లను తల్లిదండ్రులు ఇవ్వడం వల్ల వారు ఆ మాయలో పడి జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారన్నారు. పిల్లలని తల్లిదండ్రులు ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలు ఉండవు : మేయర్

తిరుపతి టౌన్ : నగర ప్రజల ట్రాఫిక్‌కష్టాలను తీర్చడం కోసమే మాస్టర్‌ప్లాన్ రోడ్లను శరవేగంగా పూర్తి చేస్తున్నామని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. నగర అభివద్దే ధ్యేయంగా పనిచేస్తున్న నగరపాలక కౌన్సిల్ నిర్ణయాలకు సహకరించి తిరుపతి ట్రాఫిక్ కష్టాలు తీరడం కోసం ప్రధాన మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం కొరకు సహకరిస్తున్న ప్రజలకు ఆమె కతజ్ఞతలు తెలిపారు. గురువారం కమిషనర్ హరికష్ణ, ఉప మేయర్లు భూమన అభినయ్, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులు తో కలిసి మేయర్ డాక్టర్ శిరీష రోడ్డు విస్తరణ జరుగుతున్న సందర్భంగా కాలినడకన రోడ్డు పనులు పరిశీలిస్తూ నగర అభివద్ధికి తోడ్పడాలని ప్రజల్ని కోరారు.

బాధిత మహిళల సమస్యలు వెలికితీయాలి : ఎస్‌పి

తిరుపతి సిటి : సమాజంలో మహిళలు, చిన్నపిల్లలు నాలుగు గోడల మధ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని వెలికితీసి సమస్యలను పరిష్కరించి వారికీ సహాయకారిగా ఉండాల్సిన భాధ్యత ఎంతైనా పోలీస్ శాఖపై ఉందని ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం తిరుపతి పడమర పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ., ఎస్ఐ ల, పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించారు. జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేయాలన్నారు సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ, మహిళా సంభందిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శుల పనితీరుని సమీక్షించిన పిదప వారితో మాట్లాడుతూ ముఖ్యంగా అలాగే గహ నిర్బంధ మహిళ సంబంధిత విషయాలను బాలికలు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం వంటి విషయాల గురించి సంబంధిత పాఠశాల కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కులశేఖర్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన సుగుణమ్మ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



తిరుపతి నియోజవర్గ ఇన్చార్జి, టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ గురువారం విజయవాడలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కలిసారు. తిరుపతి నియోజకవర్గ పరిస్థితుల పై వివరించారు. నియోజకవర్గంలో చేపడుతున్న 'మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ' కార్యక్రమం విజయవంతం పై వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన ను వివరించారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ కార్యక్రమం ప్రజల్లోకి విశేషంగా తీసుకొనివెళ్లినందుకు అభినందించారు. తిరుపతి గెలుపుదిశగా కార్యాచరణ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. వైసీపీ పాలనపై ఉన్న వ్యతిరేకతను ప్రజలు విస్తతంగా తీసుకుపోవాలని సూచించారు. టిడిపి క్యాడర్ బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-తిరుపతి సిటి



చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మకు తిరుచానూరు సర్పంచి కె.రామచంద్రారెడ్డి భార్య మదురెడ్డి, కుమారుడు ధనుష్‌రెడ్డి, కుమార్తె మంజులారెడ్డి సంయుక్తంగా లక్ష రూపాయల విరాళం అందించారు. స్థానిక ఆలయం వద్దకు గురువారం చేరుకున్న వారికి ఆలయ పెద్దలు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం లక్ష రూపాయల విరాళం చెక్కును ఆలయ అధికారులకు దాతలు అందించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ పెద్దలు అభినందించారు.

విద్యుత్ ఉపకేంద్రం జలమయం



ప్రజాశక్తి-తిరుచానూరు: చెరువును తలపిస్తున్న దామినేడు విద్యుత్ స్టేషన్‌తో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. వాటర్ ట్యాంక్ నిండి జలమయం అవుతుంటే.. మరోవైపు చెరువు నీటితో ప్రమాదం పొంచి ఉంది. అయితే అధికారులు పట్టించుకోవడం లేదు. వాటర్ ట్యాంక్ మోటర్ వేస్తున్న సిబ్బంది మళ్లీ ఆపకపోవడంతో విద్యుత్తు ఉపకేంద్రం మొత్తం నిండిపోయింది. చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైన విద్యుత్ శాఖ, పంచాయతీ సిబ్బంది స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ప్రపంచ వెట్ ల్యాండ్స్ డే



ప్రజాశక్తి-దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల కేంద్రంలో గురువారం సూళ్లూరుపేట డీఎఫ్‌వో శామ్యూల్ ఆధ్వర్యంలో ప్రపంచ వెట్ ల్యాండ్స్ డే ఘనంగా నిర్వహించారు. అలాగే మావిళ్లపాడు గ్రామంలోని మోడల్ ఆదర్శ పాఠశాలలోని 8, 9 తరగతుల విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. నేలపట్టు పక్షుల కేంద్రానికి వచ్చే విదేశీ విహంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పక్షులు, వెట్ ల్యాండ్స్‌పై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రేంజర్ వరప్రసాద్, ఫారెస్ట్ సిబ్బంది శ్రీనివాసులు, రాజశేఖర్ వేణుగోపాల్, గైడ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుకు గడువు పెంపు

ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ: మండలంలో చేపట్టిన ఈ-పంట నమోదును జాబితాను ఈనెల 3, 4వ తేదీలలో పంచాయతీలలో చదివి వినిపించనున్నట్లు ఏవో భారతి తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఈ-పంట జాబితాను అందుబాటులో ఉంచుతున్నామని..ఏదైనా సవరణలు ఉంటే రైతులు రైతు భరోసా సిబ్బందికి తెలియజేయవాలని పేర్కొన్నారు. ఈకేవైసీ చేసుకోని రైతులు ఫిబ్రవరి 3, 4వ తేదీలోపు చేసుకోవాలని తెలిపారు.

డిప్యూటీ తహశీల్దారుకు ఘన సన్మానం




ప్రజాశక్తి-కేవీబీపురం: కేవీబీపురం మండల డిప్యూటీ తహశీల్దారు మునిరత్నం సేవలు గుర్తించి రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వైసీపీ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దారు ద్వారకానాథ్‌రెడ్డి, ఆర్ఐ సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రమాద రహిత ఆర్టీసీగా కృషిచేయాలి




ప్రజాశక్తి-గూడూరు: రోడ్డు ప్రమాదాల్లో ఆర్టీసీలో తక్కువ శాతంలో మాత్రమే ప్రమాదాలు నమోదవుతున్నాయని.. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రమాద రహిత ఆర్టీసీగా గూడూరు డిపో డ్రైవర్లు కషి చేయాలని గూడూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్లు నిబద్ధతతో విధులు నిర్వహించాలని.. మనసు ప్రశాంతంగా ఉంచుకొని డ్రైవింగ్ చేయాలని.. బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. డిపో మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా బస్సులు నడిపిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన ముగ్గురు డ్రైవర్లకు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగేశ్వరరావు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుమన్‌నాయుడుకి ఘనసన్మానం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నూతనంగా ఎంపికైన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి సుమన్‌నాయుడును నగరి మండలంలోని ఓజీ కుప్పంలో నగరి నియోజకవర్గ టీడీపీ నాయకులు పోతుగుంట విజయ్‌బాబు ఆధ్వర్యంలో శాలువా వేసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుమన్ నాయుడు మాట్లాడుతూ పార్టీ అభివద్ధికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు, మాజీ ఎంపీటీసీ ధనపాల్, ఎస్సీసెల్ అధ్యక్షులు వేలు, ఎస్సీసెల్ నియోజకవర్గం నాయకులు సుబ్రహ్మణ్యం, రవియాదవ్, ముని, వంశీ, అప్పయ్య, రమేష్, గాలి కృష్ణమనాయుడు, రవినాయుడు, మారిముత్తు రెడ్డి, శీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలని వినతి



ప్రజాశక్తి-బాలాయపల్లి: పదేళ్ల నుంచి సాగు చేసుకుంటున్న అసైన్‌మెంట్ భూములకు పట్టాలివ్వాలని ప్రజాసంఘాల నాయకులు చెన్నూరు మస్తాన్, రాపూర్ అబ్రహం తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. మన్నూరు మిట్ట గ్రామ సర్వేనెంబర్ 6 లో ఉన్న భూములు సాగు చేసుకుంటున్న వారికి శాశ్వత హక్కు కల్పించాలని కోరారు. భూములు లేని వివరాలను తహశీల్దారు దష్టికి తీసుకొచ్చారు. తహశీల్దారు అజ్మీతుల్లఖాన్ మాట్లాడుతూ భూములేని పేదలందరికీ సాగు చేసుకుంటూ ఉంటే వారికి శాశ్వత హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

యథేచ్ఛగా ఆక్రమణలు..!



- గూడూరులో విచ్చలవిడిగా కబ్జా
- ప్రభుత్వ భూముల్లోనే దుకాణాలు
- పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి-గూడూరు : గూడూరు పట్టణం గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఏర్పడిన క్రమంలో పట్టణంలోని స్థలాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడుతోంది. ఈ క్రమంలో ఆక్రమణదారుల కళ్లు ప్రభుత్వ స్థలాలపై పడింది. యథేచ్ఛగా ప్రభుత్వ భూములనే ఆక్రమించుకుంటూ.. దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కొందరైతే దుకాణాల ఏర్పాటుతో పాటు అమ్మకాలు సైతం చేడుడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గూడూరు రెండో పట్టణం గ్రేడ్-1 మున్సిపాలిటీ పరిధి పెరగడంతో రెండో పట్టణంపై పోతున్న మినీ బైపాస్ ఆనుకొని కొన్ని పట్టా భూములు ఉండగా.. ఆ స్థలాలకు ఆనుకొనే ఉండే ఆర్అండ్‌బీ స్థలం ఉండటం, వారికి అనుకూలంగా ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడం జరుగుతోంది. ఒకరిద్దరు కాకుండా విచ్చలవిడిగా ఆక్రమణలు జరుగుతున్నాయి. రెడీమేడ్‌గా రేకులతో దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మెకానిక్ షెడ్లు, పంచర్ షాప్‌లు, పాత ఇనుప సామాన్ల అంగళ్లు ఇలా పలురకాల నిర్మాణాలు చేపడుతున్నారు. ఒక బడా వ్యాపారస్థుడైతే ఏకంగా ప్రధాన రహదారి మినీ బైపాస్ ఆనుకొని ఫెన్సింగ్ రాళ్లు నాటుకొని ఇనుప కంచె ఏర్పాటు చేసుకోగా.. ఆర్అండ్‌బీ అధికారులు తొలగించాల్సిన కంచెను మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ చొరవతో జేసీబీతో తొలిగించారు. ఆక్రమణదారులు భయపడకుండా అధికారులకు సవాల్ చూస్తూ ఆక్రమణలకు పాల్పడుతుంటే ఆర్అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మినీ బైపాస్ పరిధిలోని ఆర్అండ్‌బీ స్థలం వరకు హద్దులు ఏర్పాటు చేయాలని.. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ అధికారులను వివరణ కోరినా నిరాకరించడం గమనార్హం.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి ప్రకటించిన బడ్జెట్ లో ఈసారీ ఏపీకి అన్యాయం చేశారని.. సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కేంద్రం ప్రవేశ పెడుతున్న బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బుధవారం ప్రవేశ పెట్టిన చివరి కేంద్ర వార్షిక బడ్జెట్ లో ఏపీకి మరోసారి పాలకులు అన్యాయం చేశారన్నారు. సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సీపీఐ గూడూరు డివిజన్ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి మరోసారి మొండిచేయి చూపడం అన్యాయమన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, సీపీఐ నాయకులు రమేష్, గౌస్‌బాషా, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, షేక్ జమాలుల్లా, మున్సిపల్ వర్కర్లు యాకోబు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

పుత్తూరు టౌన్: బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, కార్యదర్శి బండి చలపతి తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని.. పార్లమెంటు ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన ఎన్నికల బడ్జెట్ తప్ప.. విద్యార్థులకు బడ్జెట్ తో ప్రయోజనం ఏమీలేదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, గోపి, ఏఐఎస్ఎఫ్ పుత్తూరు అధ్యక్షులు బాబి, కార్యదర్శి తేజ, నాయకులు గౌతమ్, శ్రీధర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత లోపంతోనే అక్రమ కేసులు




ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేడు సమాజంలో ప్రశ్నించే గొంతుకలను అధికారంతో అక్రమ కేసులు బనాయించి నొక్కే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని, ఐక్యత లోపంతోనే ఇలాంటి అక్రమ కేసులు జర్నలిస్టులపై పెడుతున్నారని పౌరుల హక్కుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్, న్యాయవాది క్రాంతి చైతన్య అభిప్రాయపడ్డారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శశి కుమార్ అనే జర్నలిస్టుపై అక్రమ కేసు బనాయించి అనారోగ్యంగా ఉన్నాడని తెలిసినా రిమాండుకు తరలించారన్నారు. మనోవేదనతోనే అతను తనువు చాలించాడని వాపోయారు. టీటీడీ లోపాలను ఎత్తి చూపుతూ వార్తల ప్రచురణ చేసిన లక్ష్మీపతి అనే విలేకరిపై గతంలో కేసులు పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం మాచర్ల శ్రీనివాసులు అనే జర్నలిస్టుపై గంజాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నాడని అక్రమ కేసును పెట్టారన్నారు. వాస్తవానికి మాచర్ల శ్రీనివాసులు తిరుమలలో భక్తులకు జరుగుతున్న అసౌకర్యాలను సంబంధిత ఉన్నతాధికారికి సమాచారం మాత్రమే ఇచ్చారని, ఆ విషయాలను ఎక్కడా పత్రికల్లో ముద్రించలేదని తెలిపారు. తనపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు పెట్టడానికి టీటీడీ విజిలెన్స్, తిరుమల టూ టౌన్ పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని మాచర్ల శ్రీను తమకు సమాచారం అందించారని తెలిపారు. ఈ క్రమంలోనే శీనుపై సూళ్లూరుపేట పోలీస్‌స్టేషన్‌లో గంజాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నాడని కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు తరలించారన్నారు. కార్యక్రమంలో హేమాద్రి, రవీంద్రనాథ్, వాసుదేవ్ పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల అన్నమయ్య సంకీర్తన విభావరి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కళా నైపుణ్య ప్రదర్శనకు అంధత్వం ఉండదని నిరూపిస్తూ శుక్రవారం మహతి కళాక్షేత్రం వేదికగా శ్రీ దివ్యాంగ్ సేవా కేంద్రం, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా దివ్యాంగుల గళంతో అన్నమయ్య సంకీర్తన విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ దివ్యాంగ్ సేవా కేంద్రం ఆర్గనైజర్, కోశాధికారి నెల్లూరు మునిలక్ష్మి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగులుగా సమాజంలో గుర్తింపబడ్డ వారిలో సంగీతం, సంకీర్తనలపై ఉన్న ఆసక్తిని మరింతగా ప్రేరేపించి వారిచే సంకీర్తనలు ఆలపించేలాగా కషి చేశామన్నారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ తహసున్నిసా బేగం మాట్లాడుతూ తిరుపతిలోని మురుగునీటి వాడల్లోని విద్యార్థులకు విద్యను బోధించి వారిని పూర్తిస్థాయి విద్యావంతులుగా తయారు చేయడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆ పేద విద్యార్థులు నాటక ప్రదర్శన ఇవ్వనున్నారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దివ్యాంగ్ సేవా కేంద్రం కౌంటర్ ఛైర్మన్ తుమ్మలపల్లి సోమశేఖర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-దొరవారిసత్రం: కొత్తపల్లి సచివాలయం పరిధిలో గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి పథకాలను, అభివద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు అందించారు. వైసీపీ పాలనలో పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని..ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, ఎంఈవో మస్తానయ్య, సీఐ సోమయ్య, ఎస్ఐ తిరుమలరావు, సర్పంచి నాగూరయ్య, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధంగా న్యాయపోరాటం చేస్తాం..!



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాజ్యాంగబద్ధంగా తమకు న్యాయం జరుగుతుందని ఉండవల్లి అనూష అన్నారు. మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తనపై పుత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం పుత్తూరు మేజిస్ట్రేట్ కోర్టులో ఆమె హాజరు కాగా విచారణ అనంతరం మేజిస్ట్రేట్ గోపాలకష్ణ ఏప్రిల్ 11వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఐటీడీపీ అధికార ప్రతినిధి ఉండవల్లి అనూష మాట్లాడుతూ తమ నాయకుడు లోకేష్‌పై మంత్రి రోజా వ్యక్తిగత దూషణలు చేస్తున్నందున తాను మంత్రి రోజాకు గతాన్ని గుర్తు తెచ్చుకోవాలని, సమాజంలో ఓ స్థాయిలో మనం ఉన్నప్పుడు తగిన విధంగా మాట్లాడాలని.. మనల్ని మన పిల్లలు అసహ్యించుకునే విధంగా ఉండరాదని అన్నారు. కోర్టులో కేసు ఉన్నందున తాను ఏమీ మాట్లాడనని న్యాయం కోసం న్యాయ పోరాటం చేస్తానని, రాజ్యాంగబద్ధంగా తనకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిత్తూరు పార్లమెంట్ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, పుత్తూరు పట్టణ ఉపాధ్యక్షులు ఏలుమలైరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు హరి, పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నవీన్, జిల్లా టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి మణిరెడ్డి, జిల్లా బీసీసెల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్, కుమార్, మోహిత్, పార్టీ నాయకులు కోర్టు సమీపంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

బస్‌షెల్టర్ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-కోట: గూడలి పంచాయతీ చంద్రశేఖరపురం, ఊనుగుంటపాళెం, చిట్టేడు పంచాయతీలలో మూడు బస్‌షెల్టర్ల నిర్మాణానికిమ జడ్పీ నిధులు నుంచి మంజూరయ్యాయని ఎంపీడీవో భవాని తెలిపారు. ఒక్కో బస్‌షెల్టర్ నిర్మాణం కోసం రూ.3 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశమై పనులపై చర్చించారు. ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పీటీసీ కోటయ్య, పంచాయతీ ఏ ఈ కిరణ్, గూడలి పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు కరకంబాడి విద్యార్థి



ప్రజాశక్తి-రేణిగుంట: కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న శరవణ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద తెలిపారు. విద్యార్థినియ వ్యాయామ ఉపాధ్యాయులు రెడ్డయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల 4వ తేదీన కాకినాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

పేదలకు రక్షణ కరువు



ప్రజాశక్తి-బాలాయపల్లి: మోడీ పాలనలో రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తున్నారని.. దళితులకు రక్షణ కరువైందని కేవీపీఎస్ గూడూరు పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్ అన్నారు. గురువారం బాలయ్యపల్లిలో ఆమన మాట్లాడుతూ 2003లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మారణహోమం సష్టించిన ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మనువాదుల రాజ్యాంగంగా మార్చడానికి మూర్ఖులు మొండివైఖరితో ముందుకెళుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిలకూరు కేవీపీఎస్ కార్యదర్శి ముత్యాలయ్య, ఉపాధ్యక్షులు జోగి శివకుమార్, ప్రజానాట్యమండలి కార్యదర్శి కొట్టు శ్రీనివాసులు, నాయకులు గొల్లపూడి సుబ్బయ్య, గ్రామ సేవకులు గుర్రాల రమణయ్య, నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తారకరత్న కోసం పూజలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఎగువవీధి గ్రామం తొండ మానుపురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు కామేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం తారకరత్న ఆరోగ్య పరిస్థితి కుదుటపడాలని నాయకులు పూజలు చేశారు. 500 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్ ఛార్జి దామోదర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మునుస్వామి, విజయ్ కుమార్, సురేంద్రరెడ్డి, రవి, మహేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పెద్దమునిరెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలి



ప్రజాశక్తి-గూడూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో మూడో ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్‌ను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్ రెడ్డి ఆదేశాల మేరకు జనసేన జనబాట కార్యక్రమాన్ని విఘ్నేశ్వర, మహాలక్ష్మి, అభయ ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడటంతో పాటు వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ విధానాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతోందన్నారు. డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో సమ సమాజ స్థాపన, విలువలతో కూడిన రాజకీయ వ్యవస్థ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడుతుందన్నారు. ఇంద్రవర్ధన్, భాస్కర్, జమాల్ బాషా, నాగార్జున, ఇమ్రాన్, విజయ్, క్రాంతి, జనర్ధన్, మణి కార్తీక్,సాయి, శివ, తనూజ,శంకర్,మోహన్, మండల నాయకులు పాల్గొన్నారు.

కెమికల్ ట్యాంకులో పడి ఇద్దరు యువకుల మృతి



ప్రజాశక్తి-రేణిగుంట: గాజులమండ్యం పారిశ్రామిక వాడలోని ఓ కెమికల్ కర్మాగారంలో ప్రమాదవశాత్తు కెమికల్ ట్యాంక్‌లో పడి ఇద్దరు యువకులు గురువారం మృతిచెందారు. సీఐ ఆరోహణరావు కథనం మేరకు.. పిల్లపాలెం హరిజనవాడకు చెందిన వెంకటేష్ (22), నరేంద్ర (23) గాజులమండ్యంలోని శ్రీరాధా బయోటెక్ కర్మాగారంలో కూలీ పనులు చేస్తున్నారు. విధుల్లో భాగంగా కంపెనీలోని కెమికల్ ట్యాంక్‌లోకి దిగి శుభ్రపరిచే క్రమంలో సొమ్మసిల్లి పడిపోయారు. గమనించిన తోటి కార్మికులు వారిని తిరుపతి రుయాకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. మతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

ఎర్రచందనం స్వాధీనం



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: భాకరాపేట రేంజ్ అటవీశాఖ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు బుధవారం రాత్రి నెరబైలు ఎఫ్‌బీవో సలావుద్దీన్ తన సిబ్బందితో కలిసి తలకోన సౌత్ బీట్ కీచురాళ్ల బండ వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న ఎర్రచందనం స్మగ్లర్లపై దాడులు చేపట్టారు. అటవీ శాఖ అధికారులను చూసి ఎర్రచందనం కొయ్యలను కింద పడేసి పారిపోగా ఓ తమిళ స్మగ్లర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఎస్‌వో ప్రదీప్ కుమార్, ఎఫ్‌బీవోలు నిఖిల్, రాజేష్, ప్రదీప్ చాంద్, సురేష్, లోకనాథం, బేస్కాప్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాశక్తి-కోట: రుణాలను వినియోగించుకొని మహిళలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎం రత్నయ్య అన్నారు. గురువారం కోటలోని వెలుగు కార్యాలయంలో కోట, వాకాడు, చిట్టమూరు మండల్లోని వెలుగు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం రత్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పొదుపు రుణాల ద్వారా లబ్ధి పొందుతూ సకాలంలో బ్యాంకుల్లో నగదు లావాదేవీలను సక్రమంగా చేసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులకు రూ.కోట్లు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏసీ వెంకటరావు, స్త్రీనిధి మేనేజర్ విజయకుమార్, సీసీలు భాస్కర్, ప్రసాద్, కృష్ణమ్మ, మాధవి, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-గూడూరు : తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌ను అందిస్తున్న తపాలా జీవిత బీమా పాలసీను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ప్రధాన తపాలా కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ ఏ కే కుమార్ పేర్కొన్నారు. బుధవారం భారత తపాలా శాఖ పోస్టల్ లైఫ్ ప్రారంభించి 140 సంవత్సరాలు నిండిన సందర్భంగా గూడూరులో పీఎల్ఐ మేళా నిర్వహించారు. ఈ మెగా మేళాలో భాగంగా ఒక్క రోజునే రూ.4.87 కోట్లు బీమా పాలసీని, రూ.10 లక్షల ప్రీమియం వసూలు చేసినట్లు తెలిపారు. మేళాలో పోస్ట్‌మాస్టర్ కరీముల్లా, ఆర్.గోవిందా నాయక్, సాయికష్ణ, సుధీర్ బాబు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరక్రియల్లో తిరుపతి ఎంపీ



ప్రజాశక్తి-నాయుడుపేట: వైసీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి తండ్రి ఓడూరు సుందరరామిరెడ్డి ఉత్తర క్రియలు గురువారం నాయుడుపేటలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ పక్కన వారి స్వగృహం నందు నిర్వహించారు. ఆయన ఉత్తరక్రియల్లో తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, వైసీపీ మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, వైసీపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.